క్లుప్తంగా

డాక్టరేట్ అందుకున్న యువకులు



డాక్టరేట్ అందుకుంటున్న సాయిసుధీర్‌రెడ్డి

అశ్వాపురం: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మండలానికి చెందిన ఇద్దరు యువకులు డాక్టరేట్లు అందుకున్నారు. మొండికుంటకు చెందిన క్లొం సాయిసుధీర్‌రెడ్డి, నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన అమరపురి త్రినాథ్‌లు ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్లు స్వీకరించారు. వీరిలో సుధీర్‌రెడ్డి వాణిజ్య శాస్త్రంలో, త్రినాథ్ భౌతికశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు

మందలపల్లిలో క్రీడా పోటీలు


పోటీలు ప్రారంభిస్తున్న సీఐ నాగరాజురెడ్డి

దమ్మపేట: మండలంలోని మందలపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జూనియర్ విభాగం అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలను సీఐ నాగరాజురెడ్డి ప్రారంభించగా, పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్ జంప్ తదితర పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహీధర్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎస్సై సాయికిషోర్‌రెడ్డి, కోచ్‌లు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన సీఐ


వెంకటప్పయ్య

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా తాళ్లూరి వెంకటప్పయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. దుమ్ముగూడెంలో ఎస్సైగా పనిచేస్తున్న సమయంలోనే ఆయనకు సీఐగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేర నియంత్రణ, ప్రజా భద్రత, మరియు సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. సీఐను మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, నాయకులు లంకా శ్రీనివాసరావు, అన్నె సత్యనారాయణమూర్తి సన్మానించారు.

హెచ్‌ఎంలు..

చండ్రుగొండ : మండలకేంద్రం చండ్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా యలమారెడ్డి ఉప్పల్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఎంఈఓ సత్యనారాయణ, ఇన్‌చార్జి హెచ్‌ఎం వాజిద్ స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు మధు, రాజశ్రీ, లక్ష్మణ్, వీరన్న ఉన్నారు.

దుమ్ముగూడెం : మండలంలోని నర్సాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా బెక్కంటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ప్రమోషన్‌లో భాగంగా యఫ్ఏసీ హెడ్మాస్టర్‌గా ఉన్న ఆయన అదే స్కూల్‌కు గెజిటెడ్ హెచ్‌ఎంగా నియమితులయ్యారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన ఆయనకు అభినందనలు తెలిపారు

వైద్యశిబిరం

చండ్రుగొండ : మండలంలోని సీతాయిగూడెం గ్రామంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యసిబ్బంది ప్రకాష్‌రావు, హారిక, భవాని, నారాయణమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతిష్ఠ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న స్థానికులు

గుండాల: మండల కేంద్రంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ దాత తిరుక్కో వల్లూరి వెంకటేశ్వర్లు హరిప్రియ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు కోడూరు శ్యామ్ యాసారపు సురేష్, వెంకన్న, లక్ష్మీనారాయణ, సాయన్న, గడ్డం సాయి, కృష్ణ, వంశీ, అప్పారావు, నరసింహులు, శ్రవణ్, నాగేష్, ఉపేందర్, రవీందర్, రంజిత్, రాంబాబు, సత్యం, ప్రభాకర్ ఉన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

గుండాల: మండలంలోని లింగగూడెం ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల కింద రూ. 8 లక్షలు మంజూరయినా పనులు పూర్తిగా చేయకుండా వదిలేశారని, దీంతో పాఠశాల భవనం కురుస్తుందన్నారు.

ఆ.. గ్రామాలు అన్నింటికీ దూరమే!

రోడ్డు సౌకర్యం లేక అందని అభివృద్ధి ఫలాలు

- నిధులు ఫుల్.. అటవీశాఖ అనుమతులు నిల్
- ఏళ్ల తరబడి ఎదురుచూపులే..


దొంగతోగుకు వెళ్లే మట్టి రోడ్డు


అడవిరామారం రోడ్డు..


పెద్ద వెంకటాపురం రోడ్డు..

గుండాల: మండల కేంద్రానికి మారుమూలలో ఉన్న ఆ గిరిజన గ్రామాలకు దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించని విధంగా ఉంది. నిధులు మంజూరయినా అటవీ శాఖ అనుమతి లేక ఏళ్ల తరబడి రోడ్డు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారు. పాలకులకు విన్నవించుకుంటున్నారు.. అధికారులతో మొరపెట్టుకుట్టుకుంటున్నారు. ఎన్నికల సమయాలలోనే వచ్చే ప్రజాప్రతిధులు ఆ తర్వాత సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం బైకులు కూడా వెళ్లలేని ఆ గ్రామాలకు సంక్షేమ పథకాలు, విద్యా, వైద్యం అంతంత మాత్రంగానే అందుతున్నాయని గిరిజనులు వాపోతున్నారు. ఎండాకాలంలో అష్టకష్టాలు పడి మండల కేంద్రానికి చేరుకునే ఆ గ్రామాలు వర్షాకాలంలో కాలినడకన ప్రయాణం నరకమంటున్నారు. ఆళ్లపల్లి మండలంలోని పెద్దవెంకటాపురం, సింగారం, బూసురాయి, దొంగతోగు గ్రామాల పరిస్థితి వర్ణణాతీతం.

నిధులు ఫుల్‌గా ఉన్నా..

మండల కేంద్రం నుంచి పెద్దవెంకటాపురం వరకు 11కి.మీల బీటీ రోడ్డుకు నక్సల్స్ ప్రభావిత ప్రాంత అభివృద్ధి కింద రూ. 10 కోట్లు నిధులు విడుదలయ్యాయి. కానీ అటవీ శాఖ అనుమతి లేదు. ఇప్పటికే రెండు దఫాలు నిధులు మంజూరయి వెనక్కి వెళ్లాయి. వెంకటాపురం– సింగారం మధ్య నిధులు మంజూరి లేవు. ఇంకా సింగారం నుంచి బూసురాయి వరకు కాలినడకే మార్గం. కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని పరిస్థితి. మర్కోడు – బోడాయికుంట – అడవిరామారం వరకు 15 కి.మీ రూ.6 కోట్లు, ముత్తాపురం–దొంగతోగు మధ్య 7 కి.మీలకు రూ. 6 కోట్లు నిధులు మంజురయ్యాయి. కానీ ఆయా రోడ్లకు అటవీశాఖ అనుమతి లేక ఏడాదిన్నర కాలంగా రోడ్డు సౌకర్యానికి ఆ గ్రామాలు నోచుకోవడం లేదు.

అప్పుడప్పుడే అధికారులు వచ్చేది..

రోడ్డు సౌకర్యం లేని ఆయా గ్రామాలకు అధికారులు అప్పుడప్పుడు కేవలం గ్రామ సభలు ఉన్నప్పుడే మాత్రమే వస్తూపోతుంటారని గిరిజనులు అంటున్నారు. ఆ తర్వాత అధికారులు, ప్రజాప్రతినిధులు కంటికి కనిపించరని ఆరోపిస్తున్నారు. రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక ఉపాధ్యాయులు సైతం గైర్హాజరు అవుతున్నారని ఆరోపిస్తున్నారు. అంగన్‌వాడీ మెటీరియల్, ఇందిరమ్మ ఇంటి సామగ్రి తెచ్చుకునేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు స్పందించి తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యంపై దృష్టి సారించాలని ఆయా గ్రామాల గిరిజనులు వేడుకుంటున్నారు.

అత్యవసర పరిస్థితుల్లో ఆశలు వదులుకోవాల్సిందే..

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో పాటు విద్యా, వైద్యం అంతంత మాత్రంగానే అందుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల అడవిరామారానికి చెందిన ఓ గర్భిణీని బైక్‌పై మర్కోడు వరకు తీసుకురావాల్సిన పరిస్థితి. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందక ఆస్పత్రికి చేరుకోలేక చాలామంది మృత్యువాత పడుతున్నారు. ఇంతేకాక మృతదేహాలను సైతం తీసుకొచ్చేందుకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేని పరిస్థితి. పథకాలపై అవగాహన లేక, ఎలాంటి నెట్‌వర్క్ లేక సమాచారం అందడం లేదు. చివరికి రేషన్ బియ్యం కోసం కాలినడకన వెళ్లాల్సిందే. ముఖ్యంగా వ్యవసాయ సీజన్‌లో ఎరువులు తెచ్చుకునేందుకు పాట్లు పడుతున్నామని, తిప్పలు పడి పట్టణాలకు వెళ్లి తిరుగుప్రయాణంలో చీకటి పడితే రోడ్లపైనే పడుకోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రవాణా లేక, కరెంటు ఇబ్బందులతో, అసరాల నిమిత్తం బయటకు వెళ్లకుండా నానా తంటాలు పడుతున్నామని వాపోతున్నారు.

అనుమతులు రావడం లేదు

ఆళ్లపల్లి –పెద్ద వెంకటాపురం, మర్కోడు– అడవిరామారం, ముత్తాపురం– దొంగతోగు గ్రామాల మధ్య బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కానీ అటవీశాఖ అనుమతులు రావాల్సి ఉంది. ప్రయత్నం చేస్తున్నాం. త్వరలోనే అనుమతులు వస్తే పనులు ప్రారంభిస్తాం.

– మోతీలాల్, ఆర్‌అండ్‌బీ ఏఈ

విద్యుత్ భద్రతా ప్రమాణాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న డీఈ జీవన్‌కుమార్

మణుగూరు రూరల్ : వినాయకచవితిని పురస్కరించుకుని విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీల వారు, ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లు పాటించాల్సిన విద్యుత్ భద్రత ప్రమాణాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్ మాట్లాడుతూ.... విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో గణపతి మండపాలను ఏర్పాటు చేయొద్దని, ఇన్వర్టర్, జనరేటర్ వినియోగిస్తే జాగ్రత్తలు తీసుకోవాలని, మండపాల వద్ద విద్యుత్ భద్రతా సూచనల ఫ్లెక్సీలను, సిబ్బంది ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏడీఈ ఉమారావు, కొత్తగూడెం డీఈ(టెక్నికల్) కృష్ణ, విద్యుత్‌శాఖ సిబ్బంది, ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో దుమ్ముగూడెం


బిడ్జి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న నాయకులు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం అనేక సమస్యల వలయంలో చిక్కుకుందని, తక్షణమే పరిష్కారానికి పని చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం తూరుబాక దగ్గర జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణంతో పాటు బండారుగూడెం, రామకృష్ణాపురం గ్రామాల్లో ఏడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నీట మునిగిన పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పనులు వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఇసుక లారీలు తిరగడంతో ప్రధాన రహదారి పూర్తిగా పాడైందని వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. గోదావరి ముంపులో మునిగిన సుమారు 70 ఎకరాలు పాడైపోయిన పత్తి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాసరావు, ఎలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, సత్యనారాయణ, బిల్లా ముత్యాలరావు, మల్లారెడ్డి, బొల్లి సాయిబాబు, పాయం సీతారామయ్య, కుంజా చిన్నబ్బి, సోంది లక్ష్మీపతి, రోబో తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక కుంకుమార్చన


కుంకుమార్చన చేస్తున్న మహిళలు..


పూజల్లో పాల్గొన్న మహిళలు

అన్నపురెడ్డిపల్లి (చండ్రుగొండ): మండలకేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని శ్రీ లక్ష్మి అమ్మవార్లకు కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జి మేనేజర్ పీవీ రమణ, ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని శ్రీలలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సామూహికంగా కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ తరపున సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు కుంకుమ, పూజా సామాగ్రిని అందజేశారు.

‘వయ్యారిభామ’ మొక్కల్ని తొలగించాలి


అవగాహన కల్పిస్తున్న విజయకృష్ణ

అశ్వారావుపేటరూరల్: ఆరోగ్యంపై ప్రభావం చూపించే ప్రమాదకరమైన వయ్యారిభామ(పార్థినియం) మొక్కల్ని తొలగించాలని స్థానిక ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ జి.విజయకృష్ణ కోరారు. శుక్రవారం మండలంలోని నారంవారిగూడెం గ్రామంలోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కలుపు మొక్కల వల్ల నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల పరిసరాలు, ఖాళీ స్థలాల్లో ఉండే కలుపు మొక్కల్ని తొలగించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి విజయ్, హెచ్‌ఎం చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగుమందుల దుకాణాల్లో తనిఖీ

చర్ల: చర్ల మండలంలోని ఆర్.కొత్తగూడెం, ఆంజనేయపురం, చినమిడిసిలేరు, చర్ల తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న పురుగు మందుల దుకాణాల్లో శుక్రవారం వ్యవసాయశాఖ ఏడీఏ బి.సుధాకర్, స్థానిక వ్యవసాయశాఖాధికారిణి లావణ్యతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో పలు అవకతవకలను గుర్తించారు. రికార్డులను సక్రమంగా రాయకపోవడం, స్టాక్ వివరాలను నమోదు చేయకపోవడం, అనుమతులు లేని బయో ఎరువులను విక్రయిస్తుండడాన్ని గుర్తించిన అధికారులు సంబంధిత దుకాణదారులకు నోటీసులను జారీ చేశారు. అనంతరం చర్లలోని రైతు వేదికలో మండలంలోని ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాదారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. నాణ్యత లేని, నకిలీ ఎరువులు, పురుగుమందులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

బాలికా సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత


అవగాహన కల్పిస్తున్న సిస్టర్ ఉదయ

ములకలపల్లి: బాలికా సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని గుడ్ షపర్డ్ కాన్వెంట్ సిస్టర్ ఉదయ అన్నారు. మండలపరిధిలోని తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ సేఫ్‌గార్డింగ్‌పై శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహనా సదస్సులో ‘గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పారదర్శకంగా సేవలందించాలి..

మణుగూరు టౌన్: పర్సనల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, సీనియర్ పర్సనల్, సంక్షేమ అధికారులు నిబద్ధతతో పనిచేస్తూ పారదర్శకంగా తమ వంతు సేవలు అందించాలని డీజీఎం(పర్సనల్) రమేష్ అన్నారు. శుక్రవారం ఏరియా జీఎం కార్యాలయంలో ఆయాడిపార్ట్‌మెంట్ల మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2020–2024 లలో గైర్హాజరయిన కార్మికుల చార్జిషీట్ ఎంక్వయిరీ ప్రక్రియను సమీక్షించడంతో పాటుకారుణ్య నియామకాల సభ్యులకు అవగాహన కల్పన సకాలంలో క్లయిమ్స్ పూర్తి చేయాలని సూచించారు. ఉద్యోగుల పదవీ విరమణ బెనిఫిట్స్, గ్రాట్యూటీ ఇతర సంబంధిత వివరాలు తీసుకుని వాటిని క్లియర్ చేయాలన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

గుండాల: కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని బీజేపీ ఇల్లెందు కన్వీనర్ బలగాని గోపిక్రిష్ణ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. పూర్తి స్థాయిలో రెండు లక్షలు రుణమాఫీ, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పోడు భూముల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సోలం సతీష్, కత్రోజు నరేష్, రాధాకృష్ణ, గొగ్గెల క్రిష్ణ, అశోక్, కాంతారావు, కల్తి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

కరకట్టలు నిర్మించాలి

బూర్గంపాడు: గోదావరి వరదల నుంచి రక్షణగా బూర్గంపాడు, అశ్వాపురం మండలాల వైపు కరకట్టలు నిర్మించాలని భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కరకట్టల బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, దీనిపై ప్రధాని మోదీకి లేఖరాసినట్లు తెలిపారు

చిరంజీవి జన్మదిన వేడుకలు


భద్రాచలంటౌన్: అన్నదానం చేస్తున్న అభిమానులు


దమ్మపేటలో..

సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అన్నదానం, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. – సాక్షి నెట్‌వర్క్

విస్తృతంగా ప్రారంభమైన పనుల జాతర

మారుమూల గ్రామాల్లోనూ వసతులు

- ఎమ్మెల్యే ఆదినారాయణ


ఇంకుడుగుంత మంజూరుపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జారె, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి

అశ్వారావుపేటరూరల్/ములకలపల్లి/చండ్రుగొండ/దమ్మపేట: మారుమూల గ్రామాల్లోనూ రోడ్లు, విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా, అన్నివర్గాల సమగ్ర అభ్యున్నతే ఆశయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట, ములకలపల్లి, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, దమ్మపేట మండలాల పరిధిలో వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, షెడ్లు, ఇంకుడుగుంతలు, పాఠశాలల ప్రహరీ, పలు నిర్మాణాలకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ములకలపల్లిలో జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, పీఆర్ డీఈ రాంరెడ్డి, తహసీల్దార్ గనియానాయక్, మండల ప్రత్యేకాధికారి రమేష్, ఎంపీడీఓ సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, కారం సుధీర్, గాడి తిరుపతి రెడ్డి, శనగపాటి రవి, పొన్నూరి హరి, కటికనేని ఆదిత్య, అశ్వారావుపేటలో ఎంపీడీవో అప్పారావు, పీఆర్ డీఈఈ శ్రీధర్, ఈజీఎస్ ఏపీవో రామచంద్రరావు, కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మా రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, చండ్రుగొండలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ బి.అశోక్, నాయకులు భోజ్యానాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారేపల్లి శేఖర్, నల్లమోతు రమణ, కిరణ్‌రెడ్డి, ఫజల్‌బక్ష్, ఇమ్రాన్, గాదె శివప్రసాద్, బొర్రా సురేష్, బదుగు కృష్ణవేణి, అన్నపురెడ్డిపల్లిలో ఎంపీడీఓ మహాలక్ష్మి, నాయకులు వనమా గాంధీ, పర్సా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సుందరంగా తీర్చిదిద్దుతాం..

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు


భద్రాచలంటౌన్/దుమ్ముగూడెం: భద్రాచలాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. పనుల జాతరలో భాగంగా భద్రాచలం పట్టణంలో, దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంస్థాపన చేశారు. సీసీ రోడ్లను ప్రారంభించారు. ఉపాధి కూలీలకు సామగ్రి పంపిణీ చేశారు. భద్రాచలంలో ఎంపీడీఓ బొగ్గ నారాయణ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, జ్యోతి, శ్రీనివాసరావు, ఎండీ.ఇర్ఫాన్, గోపి, శ్రీరామ్, దుమ్ముగూడెంలో ఎంపీడీఓ వివేక్‌రాం, ఎంపీఓ బద్ది రామకృష్ణ, సీడీపీఓ జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, ఏపీఓ సుకన్య, శ్రీనివాసరావు, సత్యనారాయణమూర్తి ఉన్నారు.

ప్రత్యేక నిధులతో సమగ్రాభివృద్ధి


- ఎమ్మెల్యే పాయం


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు/మణుగూరు టౌన్: ప్రత్యేక నిధులతో పినపాక నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు, మణుగూరు మండలాల్లో భాగంగా సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. దమ్మక్కపేటలో పౌల్ట్రీ షెడ్ నిర్మాణానికి, తోగ్గూడెం మినీ మేడారం కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బూర్గంపాడులో తహసీల్దార్ కేఆర్‌కేవీ ప్రసాద్, ఎంపీడీఓ జమలారెడ్డి,ఎంపీఓ బాలయ్య, ఎస్సై ప్రసాద్,సీడీపీఓ రేవతి, పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మణుగూరులో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ నరేశ్, నాయకులు నవీన్, శివ, కుర్సం రాంబాబు ఉన్నారు.


కరకగూడెం: చిరుమళ్లలో..

కరకగూడెం: మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన పశువుల, మేకల, గొర్రెల, పౌల్ట్రీ షెడ్లను ఎంపీడీఓ కుమార్ ప్రారంభించారు. అంతేకాకుండా పలు చోట్ల ఇంకుడుగుంతలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీఓ మారుతీ యాదవ్, ఈజీఎస్ జేఈ బక్కయ్య, తదితరులు ఉన్నారు.


అశ్వాపురం: మల్లెలమడుగులో..

అశ్వాపురం: మండలంలో వివిధ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఆనందాపురం, అశ్వాపురం, తురంవారిగూడెంలో ఎంపీడీఓ రవీంద్రప్రసాద్, మల్లెలమడుగు, గొందిగూడెం, గొల్లగూడెంలో ఎంపీఓ ముత్యాలరావు పాల్గొన్నారు.

దోమలమందు పిచికారీ


మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

మణుగూరు రూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం దోమలమందు పిచికారీ చేశారు. సబ్ యూనిట్‌అధికారి వీరస్వామి, వైద్యసిబ్బంది రాంప్రసాద్, కృష్ణ, కౌసల్య, ఎంఎల్‌హెచ్‌పి ప్రియాభారతి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బూర్గంపాడు: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సారపాక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈ ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్తంగా..

కార్మికులకు హక్కులు కల్పించాలి

మణుగూరు రూరల్ : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను సింగరేణి కార్మికులుగా గుర్తించి చట్టబద్ధ హక్కులు కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) ఆధ్వర్యంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఏరియా ఇంజినీర్ శ్రీనివాస్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌డి.నాసర్‌పాషా,నాయకులు నాగేశ్వరరావు, మంగీలాల్, నాగార్జున, లాలయ్య, ప్రణయ్, భద్రయ్య, కాంతారావు, వెంకట్రావు, వీరస్వామి ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ములకలపల్లి: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై ఎస్.మధుప్రసాద్ తెలిపారు. కంపగూడెం క్రాస్ సమీపాన వాగు ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో శుక్రవారం తనిఖీ చేశామన్నారు. ఈ మేరకు అనుమతి లేదని తేలడంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత


ఫోన్ అందజేస్తున్న ఎస్సై ప్రసాద్

బూర్గంపాడు: వివిధ కారణాలతో పోయినటువంటి సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్‌తో రికవరీ చేస్తున్నామని ఎస్‌ఐ మేడ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌లో అందిన ఫిర్యాదుల మేరకు పొగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ మేరకు బాధితులు ఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు.

తగ్గిన గోదావరి..

దుమ్ముగూడెం : మండలంలో గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో తూరుబాక దగ్గర భద్రాచలం –చర్ల ప్రధాన రహదారి వాహనాల రాకపోకలు శుక్రవారం యథాతదంగా నడిచాయి. అలాగే పర్ణశాల, సున్నంబట్టి గ్రామంలోకి రాకపోకలు సాగాయి.